## నేడు పిఎం విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి14,ప్రభాతవార్త :** గురువారం పిఎం విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వినయ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై ఈనెల 15న ఉదయం 10 గంటలకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ పథకం ముఖ్యోద్దేశం సంప్రదాయ అసంఘటిత రంగాలలో స్వహస్తాలతో తయారు చేసిన పరికరాలు లేదా ఉత్పత్తులు చేయువారు తమ,తమ వృత్తులలో ఆధునిక ఉపకరణాలు,నైపుణ్యం వృత్తి కళాకారులు, హస్త కళాకారులను మరింత అభివృద్ధి చేయడం కోసం అవగాహన పెంపొందించడానికి ఈ పథకం ఉపయోగపడుతుందని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు,బ్యాంకర్లు పాల్గొననున్న ఈ సదస్సులో కుమ్మరులు,విశ్వబ్రాహ్మణులు,స్వర్ణకారులు, శిల్పులు ,కమ్మరులు మొదలైన వృత్తులలో నిమగ్నమై ఉన్న సంప్రదాయ చేతివృత్తుల వారు,హస్త కళాకారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## రోడ్డు నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలి : ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి14,ప్రభాతవార్త :** రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా జిల్లాలోని పోలీస్ స్టేషన్‌ల పరిధిలలో వాహనదారులకు రోడ్డు రవాణా పైన అవగాహన కల్పించడం జరిగిందని ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రోడ్డు భద్రత వారోత్సవాలు నేటితో ముగిసియని రోడ్డు నియమాలను ప్రతి ఒక్కరూ పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చుని ఒక్కరి నిర్లక్ష్యం ఒకరికి శాపంగా మారుతుందన్నారు.రోడ్డు ప్రయాణం లేకుండా మనిషీ మానగడ లేదని మనిషీ ఉదయం లేచిన నుండి రాత్రి పడుకొనే వరకు ప్రతి ఒక్కరికీ రోడ్డుతో లేనిదే జీవనం లేదని జీవితంతో ఇంత ప్రాముఖ్యత ఉన్నటువంటి రోడ్డులను మనం సక్రమంగా రోడ్డు భద్రత విద్యాను పాటించకుండా ఉపయోగించుకున్నట్లు అయితే రోడ్డులు యమపాసలుగా మరే అవకాశం ఉందని కావున కుటుంబ సభ్యులు ప్రత్యేక దృష్టి పెట్టి పిల్లలు,ఉద్యోగులు,డ్రైవర్లు మొదలగు వారు బయలటకు వెళ్లే సమయంలో రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించేటట్లు చూడాలని ఎస్పీ తెలిపారు.మైనార్‌లకు తల్లిదండ్రులు ఎలాంటి పరిస్థితిలో వాహనాలు ఇవ్వకూదని తెలిపారు. రోడ్డు నిబంధనలు ఎవ్వరైన ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

## ప్రభుత్వం మారినా సొసైటీ వద్ద గత ప్రభుత్వ (ఫ్లెక్సీ) బ్యానర్ తీయరా..?

**శామీర్‌పేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

రాష్ట్రంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు పూర్తి అయినా శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘం (సొసైటీ) గేట్ వద్ద మాత్రం ఇప్పటి కూడ బిఆర్‌ఎస్ ప్రభుత్వ బ్యానర్ ఉన్నా దాన్ని తొలగించక పోవటం శోచనీయమని శామీర్‌పేట మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వి.అశోక్ విమర్శించారు. బుధవారం ఈ విషయంపై శామీర్‌పేట సొసైటీ సంబంధిత అధికారుల, పాలకవర్గం తీరు చూస్తే నిద్రావస్తలో ఉన్నట్లుగ ఉందని అన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో గతంలో తెలంగాన దశాబ్ది ఉత్సవాల సందర్భంగ తెలంగాణ దశాబ్ది ప్రగతి నివేధిక వ్యవసాయ దారుల సేవా సహకార సంఘం శామీర్‌పేట, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా బ్యానర్‌ను ఏర్పాటు చేసి అలాగే ఉంచటం అధికారులకు, సిబ్బందికి, పాలకవర్గంకు కూడ కనిపించకపోవటం విచిత్రంగ ఉందని ఆయన అన్నారు. ప్రజలు ప్రభుత్వ మార్పు కోరుకున్నారని, అయినా శామీర్‌పేట సొసైటీ వద్ద మాత్రం బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మర్చిపోనట్లుగానే ఉందని ఇకనైనా మేల్కొనాలని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వి.అశోక్ సూచించారు. సంబంధిత అధికారులు, సిబ్బంది, పాలకవర్గం మేల్కొనాల్సిన అవసరం ఉందని అశోక్ అన్నారు.

## తూంకుంట మున్సిపల్ కమిషనర్‌గా ఆర్.వెంకట గోపాల్ బాధ్యతలు



తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ నూతన కమిషనర్‌గా ఆర్.వెంకట గోపాల్ బాధ్యతలు స్వీకరించటంతో అభినందించిన మేనేజర్ శ్రావణ్

**శామీర్‌పేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

తూంకుంట మున్సిపల్ కమిషనర్‌గా ఆర్ వెంకట గోపాల్ విచ్చేసి బాధ్యతలు స్వీకరించారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో ఆయన నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన నర్సాపూర్ మున్సిపాల్టీ నుంచి తూంకుంట మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై విచ్చేసి ఆర్.వెంకట గోపాల్ బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వచ్చిన నూతన కమిషనర్‌కు తూంకుంట మున్సిపల్ మేనేజర్ శ్రావణ్‌కుమార్ స్వాగతం పలికారు. దీనిలో ఆయనతో పాటు టిఎన్‌జిఓస్ జనరల్ సెక్రటరీ ప్రభాకర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తూంకుంట మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన డి.జైతురామ్‌నాయక్ నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగ 74మంది మున్సిపల్ కమిషనర్ల బదిలీలు ఒకే సారి కావటం జరిగింది. అయితే ఈ నెల 13వ తేదీన బదిలీ ఉత్తర్వులు జారీ కావటంతో వెంటనే బదిలీల ప్రక్రియ కొనసాగింది. ఇక దీంతో బుధవారం 14న తూంకుంట మున్సిపల్ కమిషనర్ జైతురామ్‌నాయక్ రిలీవ్ కావటంతో తూంకుంట మున్సిపల్ నూతన కమిషనర్‌గా ఆర్ వెంకట గోపాల్ విచ్చేసి బాధ్యతలు స్వీకరించటం జరిగింది.

## శామీర్‌పేట మండల నూతన ఎంపిడిఓగా మమతబాయి బాధ్యతలు



శామీర్‌పేట మండల నూతన ఎంపిడిఓను స్వాగతించి సన్మానించిన ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు,పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది

**శామీర్‌పేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

శామీర్‌పేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా మమతాబాయి నియమితులై బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఆమె శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంకు విచ్చేసి ఎంపిడిగా బాధ్యతలు చేపట్టారు. ఆమె రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌లో ఎంపిడిఓగా విధులు నిర్వహించి బదిలీపై శామీర్‌పేట ఎంపిడిఓగా విచ్చేయటం జరిగింది. శామీర్‌పేట ఎంపిడిఓగా విధులు నిర్వహించిన జి.వాణి రంగారెడ్డి జిల్లాకు రిలీవ్ అయి బదిలీపై వెళ్లారు. శామీర్‌పేట మండలానికి నూతన ఎంపిడిఓగా విచ్చేసిన మమతాబాయిని మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు ఆమెను స్వాగతించి సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఆమెతో పాటు పలువురు ఎంపిఓ మంగతాయారు, పలువురు పంచాయతీ కార్యదర్శులు కూడ విచ్చేసి నూతన ఎంపిడిఓకు స్వాగతం పలికారు. ఆ తరువాత శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో నూ తన ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన మమతాబాయిని మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య సన్మానించి స్వాగతిం చారు. ఆమెతో పాటు కెసిఆర్ సేవాదళ్ రాష్ట్ర నాయకులు ఎండి అఫ్జల్‌ఖాన్, బిఆర్‌ఎస్‌నాయకులు బి.వెంకటేశ్, టి.కుమా ర్, పలువురు నాయకులు పాల్గొని స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు.



మమతాబాయి బాధ్యతలు స్వీకరించటంతో సన్మానించిన మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య,పాల్గొన్న రాష్ట్ర నాయకులు ఎండి అఫ్జల్‌ఖాన్

# ఈ కాలుష్యం ఇంకా ఎంతకాలం?

**వాయు కాలుష్యంతో జనం ఉక్కిరిబిక్కిరి**

**చోద్యం చేస్తున్న కాలుష్య నియంత్రణ మండలి**

**నందిగామ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

అధికారులు అలసత్వం ప్రజా ప్రనిధుల నిర్లక్ష్యంతో వేరసి నందిగామ మండలం వాసులు కలుష్య కోరల్లో చిక్కి ప్రజలు రైతులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. నందిగామ మండలం పారిశ్రామిక ప్రాంంలో సుమారు వందకుపైగా చిన్న మధ్య భారీ తరహా పరిశ్రమలు వెళిశా యి. నందిగామ రంగాపూర్ మేకగూడ చేగూర్ వీర్లపల్లి ఈదులపల్లి అప్పప్పకాలనీ చాకలిదాని గుట్ట తండా తదితర ప్రాంతాల్లో వెలసిన స్పాంజ్ ఐరన్ కాటన్ మిల్లులు ఎరువులు తయారీ ఔషధాల పరిశ్రమ లు మద్యం పరిశ్రమలు విత్తనాల పరిశ్రమలు పరుపుల పరిశ్రమలు బండల పరిశ్రమలు ఆయా ఉత్పత్తులను నిల్వచేసే గోదామలు తదితరవి నెలకొల్పారు.

**ప్రజలకు హానీ తలపెట్టమని చెప్పి..**

నందిగామ మండలంలో స్థాపించిన పరిశ్రమల నుంచి మండల ప్రజలకు ఎలాంటి హానీ జరగబోదని పారిశ్రామికవేత్తలు ముందుగా ఒక నో అబ్జెక్షన్ పత్రాన్ని సంబంధిత అధికారులు రాసి ఇచ్చారు. కానీ ప్రభుత్వం నో అబ్జెక్షన్ పత్రాన్ని ఇచ్చిన నిబంధనలు కొందరు పారిశ్రామిక యజమానులు వాటిని తుంగలో తొక్కి ఇష్టానుసారంగా కాలుష్యాన్ని వదులుతూ ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆరోపణలు వినపిస్తున్నాయి.

**రోగాల బారిన పడుతున్న ప్రజలు**



నందిగామకు కూతవేటు దూరంలో పరిశ్రమల నుంచి వదులుతున్న వాయి కాలుష్యం దృశ్యాలు

పరిశ్రమలు విడుదల చేస్తున్న జలవాయు కాలుష్యాన్ని వదలండంతో జనం పులు రుగ్మతల బారీన పడుతున్నారు. కొన్ని రసాయన పరిశ్రమలు జల కాలుష్యాన్ని భూగర్భ జలంలోకి వదలంతో తాగునీరు సాగునీరు కలుషితమైన అనేక రోగాలకు కారణభూతమవుతున్నాయి. గత్యంతరం లేని కొందరు తాగునీటిని సేవించడంతోగజ్జి తామర క్షయ జలుబు తలనొప్పి కీళ్ల నొప్పులు నరాల బలహీనతులు అంధత్వం అంగవైకల్యం విషజ్వరాల భారీన పడుతున్నారు. అంతేకాకుండా జల కలుష్యం పూర్తిగా కలుషితం కావడంతో మూగజీవాలు సైతం రుగ్మతల భారీన పడి మృత్యువాత పడుతున్న పట్టించు కునే దిక్కు కరువైందని ఈ ప్రాంత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



**పంట బెల్లు నష్టమై తక్కువ దిగుబడి**

పారిశ్రామిక ప్రాంతంలోరాత్రి పగలు తేడా లేకుండా వాయి కాలుష్యం వదలడంతో చుట్టుపక్కల సాగు చేస్తున్న వ్యసాయ కూరగాయల పంటలు పత్తి పంటలు పూర్తిగా నష్టాపాలైనట్లు రైతులు లబోదిబోమంటున్నారు. నల్లనిమసిబూసిన వాయి కాలుష్యం వదలందడంతో పత్తిపండలపై కూరగాయల పంటలపై పడి దిగుబడి తక్కువై రైతులు నష్టపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే శబ్ద కాలుష్యం నుంచి వచ్చే రణగుణధ్వనులు నందిగామ ప్రజలను భయాందోళనకు గురి చేస్తూ గుండె సంబంధిత వ్యాధులకు కారణభూతమవుతున్నాయి. జంతు పశుపక్షాదుల ఆరోగ్య సంరక్షణ విషయమై సంబంధిత కాలుష్య నియంత్రణ అధికారులు ప్రతినెల విధిగా వచ్చి కాలుష్యనియంత్రణ పరికరాలపై నిఘా ఉంచాల్సిన సదరు అధికారులు పరిశ్రమల యజమానులు ఇచ్చే కాసులకు కానుకలకు నజరానాలకు కక్కుర్తి పడి పరి శ్రమల పొగను ప్రజలపైకి వదులుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇప్పటికైనా ప్రజలు రైతుల పశుపక్షాదుల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని కాలుష్య నియంత్రణ మండలి అదికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కేఎల్ఆర్‌తో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి భేటీ

- భవిష్యత్ కార్యాచరణలపై సుదీర్ఘ చర్చలు
- త్వరలోనే కాంగ్రెస్‌లో చేరనున్న మాజీ ఎమ్మెల్యే
- మహేశ్వరంలో మారుతున్న రాజకీయ సమీకరణలు
- బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్



టికేఆర్‌ను సన్మానించి పార్టీలోకి అహ్వానిస్తున్న కెఎల్ఆర్

**మహేశ్వరం, ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వర మండలంలో రాజకీయ సమీకరణలు రోజు రోజుకి ఉత్కంఠ నెలకొల్పుతున్నాయి. ప్రతిపక్షా పార్టీల నుంచి అధికార కాంగ్రెస్ పార్టీ వైపు నాయకులు, కార్యకర్తలు తరలి వెళుతు న్నారు. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా సీనియర్ నాయకులు అధికార పార్టీతో కలిసి పనిచేయడానికి సిద్దమవుతున్నారు. అందులోభాగంగా మహేశ్వరం మాజీ ఎమ్మెల్యేలు కేఎల్ఆర్, టీకేఆర్‌ల బేటి కావడం ప్రధాన్యత సంతరించుకుంది. బుధవారం మహేశ్వర మండలం తుక్కుగూడ గ్రామంలోని నివాసంలో ఇరువురు బేటి అయి నియోజకవర్గంలో నెలకొంటున్న పలు విషయాలపై, అక్రమాలపై సుదీ ర్ఘంగా చర్చించుకున్నారు. ముఖ్యంగా నియోజకవర్గ వ్యాప్తంగా చెరువుల, కుంటలు, ప్రభుత్వ స్థలాల కబ్జాలపై, ప్రజా ప్రతినిధుల అవినీతి, అక్రమాలపై చర్చలు జరిగి నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, టీకేఆర్‌ను కాంగ్రెస్ పార్టీలో చేరాలని కోరడంతో అందుకు సానుకూలంగా స్పందించిన తీగల కృష్ణారెడ్డి పార్టీలో చేరాడటానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ బేటి విషయమై కృష్ణారెడ్డి స్పందిస్తూ... తనతో పాటు ప్రస్తుత రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడినడ సహితం కాంగ్రెస్‌లో చేరుతా రని ఆయన మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మాట్లాడుతూ... గత కొదినడ రోజులుగా లక్ష్మారెడ్డి పార్టీలో చేరాలని కోరుతున్నారని, నియోజకవర్గ అభివృద్ధికోసం ప్రజల శ్రేయస్సు కోసం పార్టీలో చేరడానికి సిద్ధమయ్యామని ఆయన తెలిపారు. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి ఎంపీ టికెట్ ఇస్తే ఆయన గెలుపు కోసం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలుస్తుంది. గతంలోనే ఎమ్మెల్యే సబితమ్మ అక్రమాలపై, అనుచరుల కబ్జాలపై నిలదీసినట్లు ఆయన మీడియాకు వివరించారు. అనంతరం కేఎల్ఆర్ మాట్లాడుతూ... తీగల కృష్ణారెడ్డి రాకతో పార్టీకి మరింత బలం చేకూరుతుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా త్వరలోనే బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి బారీ స్థాయిలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఉంటాయని ఆయన తెలిపారు. త్వరలోనే మంత్రుల బృందంతో కలిసి చెరువుల సందర్శన, అధికారుతలో రివ్యూ చేసి కబ్జారాయయుళ్లపై ఉక్కుపాదం మోపుతామని ఆయన తెలిపారు. ఈ బేటీలో మరో సీనియర్ నాయకుడు పెంటారెడ్డి, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.



చర్చలు జరుపుతున్న నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

## దుకాణాల సముదాయం వక్ఫ్‌బోర్డుకు సంబంధించిందే

**ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధుల వెల్లడి**

**తాండూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** తాండూరు పట్టణంలోని ముర్షత్ దర్గా రోడ్డు సమీపంలో స్మశాన వాటిక పక్కల నిర్మించిన దుకాణ సముదాయం వక్ఫ్‌బోర్డుకు సంబందించిందని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అడ్మినిస్ట్రేషన్ ప్రతినిధులు తెలిపారు. బుధవారం అధ్యక్షులు ఖుర్షీద్ ఉస్సేన్, కార్యదర్శి హాది షహేరి, కోశాధికారి గోల్కొండ్ సత్తార్ తదితరులతో మీడియాతో మాట్లాడారు. పట్టణంలోని సర్వే నెంబర్109, 110ల లో ఉన్న 51 దుకాణాలు వక్ఫ్‌బోర్డుకు సబందించినవే అని అన్నారు. 1997లోనే వక్ఫ్‌బోర్డుకు సంబంధించి తాండూరులో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వక్ఫ్‌బోర్డు ఆద్వర్యంలో 2007నుండి ఆ స్థలంలో వివిద దశల్లో దుకాణాలు నిర్మించడం జరిగిందని అన్నారు. అప్పట్లో మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న నాగారం నర్సింలు దుకాణాల నిర్మాణానికి అనుమతులు కూడా ఇచ్చారని గుర్తు చేశారు. దుకాణాల నిర్మాణాలకు సంబందించి మాజీ ఎమ్మెల్యే నారాయణరావు, మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపి రంజిత్‌రెడ్డి, తాజామాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిలు ప్రభుత్వం ద్వార నిధుల మంజూరుకు సహకరించారని తెలిపారు. వక్ఫ్‌బోర్డు అనుమతుల మేరకు మొదటి దశలో 15దుకాణాలను మాత్రమే నిర్మించడం జరిగిందని, క్రమంగా ప్రస్తుతం 51దుకాణాలను నిర్మించడం జరిగిందని తెలిపారు. 15దుకాణాలకు అసెస్‌మెంట్ జరిగిందని, మిగతా దుకాణాల అసెస్‌మెంట్ ఇంకా పూర్తికాలేదన్నారు. ఇందుకు సంబందించిన ఆధారాలు తమ దగ్గర ఉన్నాయని తెలిపారు. అయితే, కొంతమంది ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ పేరుతో దుకాణాలపై అజమాయిషీ సాగించాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. నిరుపేదలను ఆదుకునేలా తక్కువ అద్దెతో దుకాణాలను ఇవ్వడం జరిగిందని, కొంతమంది కావాలనే తప్పుడు ఆధారాలతో ముస్లిం యువతను తప్పుదోవ పట్టించాలని ప్రయత్నిస్తున్నారన్నారు. దుకాణాల సముదాయంపై ఎవరి అజమాయిషీ చెల్లదని, వక్ఫ్‌బోర్డుకే చెందుతాయని తెలిపారు. ఈద్గా స్థలంతో పాటు స్మశాన వాటికలు వక్ఫ్‌బోర్డుకే చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో బీఆర్ఎస్‌కు భారీ షాక్



కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**మహేశ్వరం, ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త) :** మహేశ్వరం పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం మహేశ్వరం నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జీ మాజీ శాసన సభ్యులు కిచ్చగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మహేశ్వరం గ్రామ మాజీ సర్పంచి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యాదయ్య, మహేశ్వరం గ్రామ మాజీ ఉప సర్పంచులు దోమ శ్రీనివాస్‌రెడ్డి, కర్రొళ్ల రాములు, పార్టీ నాయకులు పరమేష్, మైసయ్య, శ్రీను, చెందు, ఎం.ఏ.నయూమ్, పొల్లేపల్లి అంజయ్యగౌడ్, పెద్దమ్మ పెంటయ్యలతో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి పార్టీని వదిలి వెళ్లిన వారు తిరిగి సొంత గూటికి చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌తో పాటు ఇతర పార్టీల నాయకులందరూ కూడా కాంగ్రెస్ పార్టీ చేపట్టే ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న పార్లమెంట్, పంచాయతీ ఎన్నికల్లో పార్టీ బలోపేతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంతో కలిసి మెలిసి పనిచేయాలని కోరారు. మహేశ్వర మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు రఘుమారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కాశీఈశ్వర్ ముదిరాజ్, ఆవుల యాదయ్య, కావలి దశరథ, కుమార్, సాంబయ్య యాదవ్, మాజీ సర్పంచి దామోదర్‌రావు, అల్లె భిక్షపతి, రామచంద్రంగూడ మాజీ సర్పంచి కృష్ణయ్య, రంగారం మాజీ ఎంపీటీసీ పాండునాయక్, కావలి చంద్రయ్య, వేపూరి నర్సింహ్మా, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతయ్య,శ్రీకాంత్, నారాయణ, రంగయ్య, దేవయ్య , మహేశ్వరం మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ ఇంద్రకంటి నర్సింహాగౌడ్ , రమేష్, ఎం.ఏ జావీద్, మహేందర్, సన్నీకుమార్ ఎన్‌డీ తండాకు చెందిన దాదాపు 15 మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కాన్షీరాం, హరియా, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన డిపిఆర్‌ఓగా అరుంధతి బాధ్యతలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పౌర సంబంధాల నూతన అధికారిణిగా (డిపిఆర్‌ఓగా) యు.అరుంధతి బాధ్యతలు స్వీకరంచారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిపిఆర్‌ఓ కార్యాలయంలో ఆమె నూతన డిపిఆర్‌ఓగా బాధ్యతలు స్వీకరించారు. ఆమె హైదరాబాద్ జిల్లా అదనపు డిపిఆర్‌ఓగా విధులు నిర్వహించి మేడ్చల్ జిల్లాకు డిపిఆర్‌ఓగా బదిలీపై విచ్చేశారు. మేడ్చల్ జిల్లా డిపిఆర్‌ఓగా విధులు నిర్వహించిన కిరణ్‌కుమార్ నాగర్‌కర్నూల్ జిల్లాకు డిపిఆర్‌ఓగా బదిలీపై వెళ్లిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో డిపిఆర్‌ఓగా యు.అరుంధతి బాద్యతలు చేపట్టారు. మేడ్చల్ జిల్లాకు డిపిఆర్‌ఓగా బదిలీపై వచ్చిన యు.అరుంధతి మర్యాద పూర్వకంగ మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను ఛాంబర్‌లో కలిశారు.

## మేడ్చల్ మూడో వార్డులో అక్రమ నిర్మాణాలను అరికట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**మేడ్చల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** అక్రమ నిర్మాణాలకు మున్సిపల్ కౌన్సిలర్ వత్తాసు పలుకడం ఎంతవరకు సమంజసమని బిజెపి మేడ్చల్ మున్సిపల్ ప్రధానకార్యదర్శి జాకట ప్రేమ్‌దాస్ ఆరోపించాడు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో స్థానిక కౌన్సిలర్ మద్దతుతో వెలుస్తున్న అక్రమ కట్టడాలను నియంత్రించాలని కోరుతూ బిఆర్‌ఎస్ నాయకులు రాజ్ కుమార్‌తో కలిసి బుధవారం ప్రేమ్‌దాస్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 3వ వార్డు పరిధిలో ఇంటి నిర్మాణాలకు ఎలాంటి అనుమతి లేకున్నా, కౌన్సిలర్ కనుసన్నల్లో నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపించాడు. కౌన్సిలర్‌కు కావాల్సిన వారికి అనుమతి అవసరం లేకున్నా నిర్మాణాలు చేసుకునే విదంగా ఆయన సహకరిస్తున్నాడని, ఆయనకు వ్యతిరేకంగా ఉన్న వారి వద్ద మాత్రం అనుమతి కొరకు డబ్బులు వసూలు చేయడం ఆనవాయితీగా మారిందని అన్నాడు. కౌన్సిలరే ఇలా చేస్తుంటే సామాన్య ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని ఆయన వాపోయాడు. మున్సిపల్‌కు రావాల్సిన ఆర్థిక వనరులకు అడ్డుకట్ట పడుతుంటే మున్సిపల్ అధికారులు ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించాడు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి, అక్రమ నిర్మాణాలను అరికట్టే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.

## దౌల్తాబాద్ ఫారెస్ట్‌లో పులి ఆనవాళ్లు కావు

**-పులి పోలిక ఉండే హైన ఆనవాళ్లు అని ఫారెస్ట్ అధికారులు వెల్లడి**

**దౌల్తాబాద్,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం ఫారెస్ట్ సెక్షన్ అధికారి కాజా ఫరుక్‌అలీ ఆధ్వర్యంలో కొడంగల్ ఫారెస్ట్ బీట్ అధికారి ఎండీ.వహీద్ ఇద్దరు కలిసి అడవిలో చిరుతపులి కోసం గాలింపు చేపట్టారు.ఈ సంధర్భంగా అటవీ సెక్షన్ అధికారి మాట్లాడుతూ మంగళవారంరోజు రాత్రి మండలానికి చెందిన కొందరు యువకులు పులి ఉందని ఇచ్చిన సమాచారం మేరకు అటవీ ప్రాంతంలో గాలింపు చేపట్టామని,అటవీ ప్రాంతంలో పులి ఆనవాళ్లు ఉన్నాయని అనుమానంతో అడవిలోకి వెళ్లి గాలింపు చేస్తే హైనా గుర్తులు ఉన్నాయని తెలిపారు. ప్రజలు బయపడల్సిన అవసరంలేదని,హైనా ఆనవాళ్లు తప్ప పులి ఆనవాళ్లు లేవని తేల్చేశారు.



ఆనవాళ్లు పరిశీలిస్తున్న అటవిశాఖ అధికారి

## నందిగామ ఎంపిడివోగా సుమతి

**నందిగామ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త** నందిగామ మండల నూతన ఎంపిడివోగా పిసుమతి బుధవారం బాధ్యతలు తీసుకున్నట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు. నిన్నటిదాక ఎంపిడివోగా బాధ్యతలు నిర్వహించిన బాల్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాకు బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే. కొత్తగా వచ్చిన ఎంపిడివో సంగారెడ్డి జిల్లా నుంచి నందిగామ మండలానికి బదిలీపై వచ్చినట్లు చెప్పారు.

## బంట్వారం ఎంపీడీఓగా రాములు



నూతన ఆంపీడీవో రాములును సన్మానిస్తున్న ఎంపీపీ ప్రభార్

**బంట్వారం,ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త) :** బంట్వారం మండల ఎంపీడీవోగా ఏ రాములు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు. కాగా, రాన ఎన్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల అధికారులు అంతర్జిల్లాల బదిలీల ు చేపట్టారు. దీంతో ఇక్కడ పని చేస్తున్న ఎంపీడీవో బాలయ్యన ు సంగారెడ్డి జిల్లా సిద్దిపేటకు బది లీ చేయగా, జిన్నారంలో పని చేస్తున్న ఈయన ు బంట్వారం కు బది లీ చేశారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ ప్రభాకర్, మండల కాం గ్రేస్ పార్టీ అధ్యక్షుడు పోచారం వెంకటేశం ఇతర నాయకులు, మం డల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆయనన ు శాలువాలతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు నర్సిం హ్మారెడ్డి , ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు ఆలంపల్లి శ్రీని వాస్, సిద్ధిరాములు, స్థానిక సిబ్బంది సూపరిండెంట్ సుశీల్ కుమార్ షిండే, జూనియర్ అసిస్టెంట్ షఫీ, ఈసీ శ్రీనివాస్, పంచాయతీ కార్యాదర్శులు వెంకటరెడ్డి, మహేందర్, శేఖర్, అరుణజ్యోతి, గోపాల్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్స్‌లో దరఖాస్తులు స్వీకరణ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి14,ప్రభాతవార్త :** జిల్లాలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లలో 2024-25 విద్యా సంవత్సరమునకు 6వ తరగతిలో మొత్తం 100 సీట్లకు,7వ తరగతి నుండి 10వ తర గతి వరకు మిగిలిన ఖాళీలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యా శాఖ అధికారి రేణుక దేవి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేది 22 వరకు ఉంటుందని అడ్మిషన్ పొందుటకు ఎస్సీ, ఎస్టీ, బిసి,పిహెచ్‌సి,ఈడబ్ల్యుఎస్ విద్యార్థులు రూ.125/ అలాగే ఓసి విద్యార్థులకు 200 రుసుము ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుందని మిగా సమాచారం తెలంగాణ ఎంఎస్.సిజిజి.జిఓవి.ఇన్.ను సంప్రదించాలని ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోగలరని జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక దేవి అన్నారు.

## కొడంగల్ మున్సిపల్ కమిషనర్‌గా బల్‌రాంనాయక్

**కొడంగల్ రూరల్, ఫిబ్రవరి 14 (ప్రభాత వార్త):** కొడంగల్ మున్సిపల్ నూతన కమీషనర్‌గా బల్‌రాంనాయక్ పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి రంగారెడ్డి జిల్లా నర్సింగ్‌కు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నూతన మున్సిపల్ కమీషనర్‌గా బల్‌రాంనాయక్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు.

## ఈనెల 17న వికలాంగులకు సదరం క్యాంపు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి14,ప్రభాతవార్త :** వికలాంగులకు సదరం క్యాంపుకు సంబంధించి ఈనెల 17 (శనివారం) ఉదయం 11 గంటల నుండి మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ నెల 19,20,23,26,27 మరియు మార్చి 8,9,16,19,30 తేదిల్లో తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించే క్యాంపులకు స్లాట్ బుక్ చేసుకున్న అంగవైకల్యం బుద్ధి మ్యాంధ్యం ,చెవుడు మూగ గల దరఖాస్తుదారులు హాజరుకావాలని ఆయన తెలిపారు.అదేవిధంగా ఈనెల 20,21,23,27,మార్చి 6,22,26,27ల్లో వికారాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు నిర్వహించే క్యాంపులకు అంగ వైకల్యం ,అంధులు హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు.ఈ క్యాంపులకు సదరం సర్టిఫికెట్ పొంది సిర్టిఫికెట్ కాల పరిమితి అయిపోయిన వారితో పాటు కొత్తగా స్లాట్ బుక్ చేసుకున్న వారు హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు.

## రైతులకు సరిపడా ఎరువు నిల్వలు



ఫర్టిలైజర్ షాపులో కంప్యూటర్‌లో స్టాక్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

**షాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** జిల్లాలో రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయాధికారి గీతారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నాగరగూడ, షాబాద్‌లో పలు ఫర్టిలేజర్ షాపులను తనిఖీ చేశారు. షాపులోని ఎరువులు, స్టాక్ రిజిస్టార్, ఆపాస్ యంత్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... డీలర్లు కృత్రిమ కొరత సృష్టించవద్దని, ఈపాస్ యంత్రాల ద్వారానే ఎరువులను విక్రయించాలన్నారు. అందరూ ఫర్టిలైజర్ డీలర్లు రైతులకు సరిపడా ఎరువుల నిల్వలను మెయింటెన్ చేయాలని, ఎలాంటి కొరత రాకుండా చూడాలన్నారు. డీలర్లు ప్రభుత్వ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని, లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల ఏడీఏ రమాదేవి, మండల వ్యవసాయాధికారి వెంకటేశం తదితరులు ఉన్నారు.

## ఉద్యమకారులను అణగదొక్కిన బీఆర్ఎస్



సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ వైస్ చైర్మెన్

**షాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ప్రత్యేక తెలంగాణ కోసం అలుపెరగని పోరాటం చేసి ప్రత్యేక తెలంగాణ తెచ్చుకున్న తర్వాత ఉద్యమ కారులకు అణగతొక్కారని, ఎమ్మెల్యే కాలె యాదయ్య వైఖరితోనే పార్టీ వీడుతున్నానని పీఏసీఎస్ వైస్ చైర్మెన్ మద్దూరి మల్లేష్ ఆరోపించారు. బుధవారం షాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....ఈనెల 16న షాబాద్ మండలం నుండి భారీ ఎత్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామన్నారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య వైఖరి వల్లే తామంతా పార్టీ వీడుతున్నామని, యాదయ్య తమను పట్టించుకోలేదని, చూసి చూడనట్లుగా వ్యవహారిస్తున్నారని, తమకు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. పార్టీ కోసం, పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశామని అయిన గుర్తింపు లేదని ఆవేధన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిటీసీ కుమ్మరి చెన్నయ్య, నాయకులు తమ్మలి రవీందర్, చెన్నయ్య, నర్సింలు, వెంకట్‌రెడ్డి, సాయికృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# సబ్కా.. మాలిక్ ఏక్..!

**సాయి నామస్మరణతో పులకించిన నందిగామ, చేగూర్... వైభవోపేతంగా ప్రథమ వార్షికోత్సవం**



నందిగా శ్రీసాయినాథుని ఆలయంలో ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

**నందిగామ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**
నందిగామ మండల కేంద్రంలో శ్రీసాయి శివరా మాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ నిర్మాణ దాతలు కీర్త శేషులు తాండ్ర శ్యామ్ సుందర్‌రెడ్డి కుమారులు తాండ్ర రామకృష్ణారెడ్డి, తాండ్ర గోపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో శ్రీ సాయినాథుని ప్రథమ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా కొనసాగాయి. ఈ వేడుకలకు షాద్‌నగర్ తాజా మాజీ ఎమ్మెల్యే చెవులపల్లి ప్రతాప్‌రెడ్డి జడ్పీవైచైర్మన్ ఈట గణేష్ తాజా మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకటరెడ్డి మాజీ జడ్పీటిసి సభ్యులు మామిడి శ్యామ్‌సుందర్‌రెడ్డి ఏఎంసి మాజీ చైర్మన్ నారాయణరెడ్డి మేకగూడ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిడి జనార్దన్‌రెడ్డి ఎంపిటిసిలు చంద్రపాల్‌రెడ్డి దేపల్లె కుమారస్వామి గౌడ్ కొత్తూరు బిఆర్ఎస్ నేత బాతుక దేవేందర్ యాదవ్ మాజీ ఉపసర్పంచ్ మేక్కొండ కుమార్‌గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బాల్‌రెడ్డి మాజీ ఎంపిటిసిలు దామోదర్ రెడ్డి ఎర్ర అంజయ్యగౌడ్ నాయులు బి జంగయ్య గౌడ్ కుందారం వెంకటరెడ్డి దాసరి వెంకటయ్య యాదవ్‌లు పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. సందర్భంగా అన్నదాన నిర్వహించారు.

**చేగూరు శ్రీసాయి మందిరంలో ..**

చేగూరులో ఉన్న శ్రీసాయినాదుని దేవాలయం 15వ వార్షికోత్స వ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా మండల ఎంపిపి ప్రియాంక-శివశంకర్‌గౌడ్ దంపతులు పూజలు చేశారు. ఈ వేడుకల్లో మంకాల శ్రీశైలం పటే శ్రీశైలం మధు నరేష్ శ్రీకాంత్ పాల్గొన్నారు.



చేగూర్లో శ్రీసాయి వేడుకల్లో పాల్గొన్న ఎంపిపి ప్రియాంక-శివశంకర్‌గౌడ్ తదితరులు



నాగారం మున్సిపాలిటీలో వార్డు 16లో సీసీ రోడ్డును శంకుస్థాపన మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

## నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**కీసర,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులోని చండీశ్వర్‌నగర్‌లో మున్సి పల్ నిధులు 4.5 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.అనం తరం చైర్మన్ మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీని ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారంతో కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.మేడ్చల్ జిల్లాలోనే నాగా రం మున్సిపాలిటీని నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతానన్నారు.మున్సిపాలిటీలో అన్ని వార్డులకు దశల వారిగా మౌళిక సదుపాయాలు కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బదనాపురం శ్రీనివాస్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల బెడద నుండి కాపాడుతాం



4వ వార్డులో దగ్గరుండి కుక్కలను పట్టిస్తున్న కౌన్సిలర్ మంగళపురి వెంకటేష్

**కీసర,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:** కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడుతామని దమ్మాయిగూడ మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ మంగళపురి వెంకటేష్ అన్నారు. బుదవారం వార్డులో కుక్కల బెడద చాలా ఎక్కువ అయిందని ప్రజలు తన దృష్టికి తేవడంతో వెంటనే మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ వెంటనే స్పందించి డాగ్స్ వ్యాన్‌ను పంపడంతో వారు గల్లిగల్లి తిరుగుతూ డాగ్స్ వ్యాన్ సిబ్బందితో కుక్కలను పట్టించడం జరిగిందన్నారు.అడగిన వెంటనే ప్రత్యేక చొరవ తీసుకుని డాగ్స్ వ్యాన్‌ను పంపించిన చైర్మన్‌కి కౌన్సిలర్,వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అక్రమ అరెస్టు దారుణం




మీడియాతో మాట్లాడుతున్న నేతలు

**తాండూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అక్రమ ఆరెస్టు దారుణమని ఆ పార్టీ తాండూరు నియోజకవర్గ ఇంచార్జ్ సత్యమూర్తి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆక్రమ ఆరెస్టును ఖండిస్తూ.. ఆయనను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంజాద్ అలీ, కృష్ణయ్యగౌడ్, జగన్, నరేందర్, పాండు, శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు

**శంషాబాద్,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** శంషాబాద్ ఏసిపిగా శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. శంషాబాద్ ఏసిపిగా బాధ్యతలు నిర్వహి స్తున్న రామచంద్రరావు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో కే శ్రీనివాసరావు నియమి తులయ్యారు. ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన ఆయ నకు శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ ఆర్ జిఐఏ ఇన్‌స్పెక్టర్ బాలరాజు పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



పుష్పగుచ్ఛం అందిస్తున్న దృశ్యం

## లక్ష్మాపూర్ గ్రామ శివారులో వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య

**శామీర్‌పేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

లక్ష్మాపూర్ గ్రామ శివారులో సుమేష్ (24) అనే వ్యక్తి వేప చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. బుధవారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామ శివారలో ఈ సంఘటన చోటుచేసుకుంది. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో సుమేష్ (24) అనే వ్యక్తి వలస వచ్చి నివాసం ఉంటున్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని హర్‌దోయి జిల్లా బిల్‌గ్రామ్ గ్రామానికి చెందిన సుమేశ్ మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్‌లో నివాసం ఉంటూ ఐస్‌క్రీమ్ విక్రయించుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. బుధవారం సాయంత్రం సమయంలో లక్ష్మాపూర్ నుంచి తిమ్మాపూర్ వెళ్లే రోడ్డు అటవీ ప్రాంతంలో వేపచెట్టుకు ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఈ సంఘటన జరిగినట్లు పోలీసులకు సమాచారం అందినట్లు పోలీసులు తెలిపారు. వెంటనే శామీర్‌పేట పోలీసులు వెళ్లి పరిశీలించి సుమేశ్ అనే వ్యక్తి ఉరివేసుకుని మృతి చెందిన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు శామీర్‌పేట పోలీసులు తెలిపారు.



చర్చి సంఘటనకు కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్న తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ వైస్ చైర్మన్ శంకర్ లూక్

## మెథడిస్ట్ చర్చి సంఘటనకు కారకులను అరెస్టు చేయాలి

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** జనవాడ మెథడిస్ట్ చర్చి సంఘటనపై విచారణ జరిపిన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ వైస్ చైర్మన్ శంకర్ లూక్ తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. దోషులు ఏ ఒక్కరినీ వదలకుండా అందరిని అరెస్టు చేయాలని అన్నారు. చర్చిని ధ్వంసం చేసి పాస్టర్, క్రైస్తవులు, దళిత మహిళలు, పిల్లలపై జరిపిన దాడులను దళిత క్రైస్తవ దండోరా ఫౌండర్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డా.గాలి వినోద్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజీవ్ సాగర్ బాధితులను పరామర్శించి తక్షణమే బాధితులకు ప్రభుత్వం మెరుగైన వైద్య చికిత్స అందించి, నష్టపరిహారం చెల్లించాలని కోరారు. క్రైస్తవులను గాయపరిచిన హిందూ మతోన్మాదులను కఠినంగా శిక్షించాలని ఆలిండియా క్రిస్టియన్‌ఫోరమ్ ప్రదీప్ సామ్యూల్, క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యులు మలాకి రత్నం, భారత క్రిస్టియన్ కౌన్సిల్ బిషప్ భాస్కర్ ముల్కల, కాంగ్రెస్ నాయకులు ఎస్తేరు రాణి, క్రైస్తవ ధర్మ ప్రచార, పరిరక్షణ సమితి అధ్యక్షుడు జెరుసలేము మత్తయ్య తదితరులు డిమాండ్ చేశారు.

## నేరాల నియంత్రణపై దృషి సారించాలి

**ఎద్దేముల్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన సీఐ**



పెద్దెముల్ పోలీస్టేసన్‌ను సందర్శించిన సీఐ అశోక్‌గౌడ్

**పెద్దెముల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని తాండూరు రూరల్ సీఐ అశోక్‌గౌడ్ తెలిపారు. బుధవారం పెద్దెముల్ పోలీస్టేషన్‌ను సీఐ అశోక్‌గౌడ్ సందర్శించారు. పోలీస్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండలానికి సంబందించి పాలనేరస్తులను పిలిపించి హిస్టరి సీట్స్ ఓపెన్ చేసి వారితో మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి గొడవలకు పోకుండా సత్ప్రవర్తనతో ఉండాలని సూచించారు. ఇకముందు ఎలాంటి కేసులలో తలదూర్చవద్దని తెలిపారు. పాతనేరస్తులందరిపై పోలీసు నిఘా ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గిరి, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పోశెట్టిగూడ భూవివాదాన్ని పరిశీలించిన సిఐ శ్రీనాథ్



భూమిని పరిశీలిస్తున్న పోలీసులు

**శంషాబాద్,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** తన వ్యసాయ పొలంలోనికి అక్రమంగా ప్రవేశించి హద్దురాళ్లను విరగొట్టిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ నాయకురాలు మైలారం సులోచన ఇచ్చిన ఫిర్యాదు మేరకు శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాద్ సంఘనాస్థలాన్ని పరిశీలించారు. శంషాబాద్ మండలం పోశెట్టిగూడ గ్రామానికి చెందిన సర్వే నంబర్ 17,18లలో మైలారం సులోచనకు 15 గుంటల వ్యసాయ భూమి ఉన్నది. 2011 సంవత్సరంలో ఆమె ఆ భూమిని ఖరీదు చేశారు. కాగా రెండు రోజుల క్రితం గ్రామానికి చెందిన కొందరు ఈ భూమి తమది అని పేర్కొంటూ పొలం చుట్టూ ఏర్పాటు చేయించిన కడిరాళ్లను కొందరు వ్యక్తులు తొలగించారు. కడిరాళ్లను తొలగించి భూమి కబ్జర్ చేయాలని చూస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మైలారం సులోచన శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతతో సిఐ శ్రీనాద్ బుధవారం సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు.

## అనుమానాస్పద స్థితిలో రైతు మృతి

**ధారూర్,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** అనుమానాస్పద స్థితిలో రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మోమిన్‌కలాన్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం .. మోమిన్ కలాన్ గ్రామానికి చెందిన చాకలి నరసింహులు (35) వ్యవసాయం చేసుకుంటూ జీవించేవాడు. ఇతనికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. నరసింహులుకు మద్యం తాగే అలవాటు ఉంది. మంగళవారం సాయంత్రం పొలానికి వెళ్లి వస్తానని చెపి రాత్రి అయినా ఇంటికి రాలేదు. ఉదయం తన పొలం వరి బురదలో పడి చనిపోయి ఉన్నాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వచ్చి చూడగా అప్పటికే మరణించి ఉన్నాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.



ఐఎన్‌టీయుసీ రాష్ట్ర అధ్యక్షుని చేతుల మీదుగా నియామకపు పత్రం అందుకుంటున్న ఎంగలి ప్రసాద్

## ఐఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్

**ఆమనగల్లు, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** ఐఎన్‌టీయుసీ జిల్లా నూతన అధ్యక్షుడిగా ఆమనగల్లు పట్టణానికి చెందిన ఎంగలి ప్రసాద్ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మురహరి బుద్దారం చేతుల మీదుగా బుధవారం హైదరాబాద్ నగరంలో ఎంగలి ప్రసాద్ జిల్లా అధ్యక్షునిగా నియామకపు పత్రం అందుకున్నారు. దశాబ్దకాలంగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక పనిచేస్తూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సంపాధించుకున్నారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కుటుంబం నేపథ్యం ఉన్న నాకు కాంగ్రేస్ పార్టీ తగిన గుర్తింపు ఇచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. తన పదవికి న్యాయం చేసి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. తన ఎంపికకు సహకరించిన ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్‌రెడ్డి, ఢీల్లీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా, మండల నేతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

## అక్షరాస్యతతోనే సమాజాభివృద్ధి : ఎస్సై



ఆమనగల్లులో అక్షరాభ్యాసం ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎస్సై బాల్‌నాయక్

**ఆమనగల్లు, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** సమాజం వేగవంతంగా అభివృద్ధి సాధించాలంటే ప్రతిఒక్కరూ అక్షరాస్యులుగా మారాలని ఆమ నగల్లు ఎస్సై బాల్‌రాంనాయక్ అన్నారు. నాణ్యమైన విద్యతోనే ఉన్నత స్థానాన్ని చేరుకోవచ్చని ఆయన వివరించారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ లో బుధవారం వసంతి పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల అధ్యక్షుడు పాపిశెట్టి రాము అధ్యక్షతన జరిగిన వేడుకలకు పెద్ద ఎత్తున చిన్నారులు హాజరై అక్షరాభ్యాసం చేశారు. ఆమనగల్లు ఎస్సై బాల్‌రాంనాయక్ ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. సరస్వతి శిశుమందిర్ సంప్రదాయ పద్ధతిలో పూజారి మాణిక్యచారి పూజలు నిర్వహించి తల్లిదండ్రుల సమ క్షంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. వసంతి పంచమి వేడుకలు పురస్కరించుకుని పాఠశాలలో సందడి నెలకొన్నది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యక్షులు దొంతు సత్యనారాయణ, కార్యదర్శి చుక్క ఆనంద్, దొంతు పుల్లయ్య,ఆచార్య బృందం గుత్తి కవిత, స్వాతి, అనూష, పాతకోట శ్రీశైలం, శ్రీకాంత్, తిరుపతయ్య, మహేశ్, మాధవాచారి, ప్రభాకర్, కండె ప్రవీణ్, కండె పాండురంగయ్య, కండె సాయి తదితరులు ఉన్నారు.

## సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి



అమర జవానులకు నివాళులు అర్పిస్తున్న ఏబీవీపీ నాయకులు, ఎస్సై బాల్‌రాంనాయక్

**ఆమనగల్లు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** దేశాన్ని రక్షించి ప్రజలకు స్వేచ్ఛయుత వాతావరణం కల్పిస్తున్న సైనికులు ఎంతో త్యాగధనులని ఆమనగల్లు ఎస్సై బాల్‌రాంనాయక్ అన్నారు. సైనికుల ఆశయాలు నెరవేరాలంటే ప్రతిఒక్కరూ సన్మార్గంలో పయనిస్తూ క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఆయన ఉద్భాటించారు. ఆమనగల్లు ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం పుల్వామా దాడిలో అమరులైన జవానులకు ప్రభుత్వ కళాశాల ఆవరణలో విద్యార్థులకు కలిసి నివాళులు అర్పించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన అమరులకు జోహార్లు అంటూ నినదించారు. కార్యక్రమానికి ఎస్సై బాల్‌రాంనాయక్ విచ్చేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాపిశెట్టి రాము, ఏఎస్ఐ యాదయ్య, ఏబీవీపీ నగర కార్యదర్శి పురుగుల శివ, ఏబీవీపీ రాష్ట్ర నా యకులు లండం మల్లేశ్, చెన్నంశెట్టి మల్లేశ్, ఎడవల్లి అంజి, శెట్టిమల్ల శంకర్, నేనావత్ సుమన్, దూపం ఆంజనేయులు, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

**PUBLIC NOTICE**

That my client **SYED AKRAM, S/o. Syed Yousuf** R/o Plot No. 730/A. N.R.R. Puram, Borabanda, Hyderabad 500018 lost his Original Sale Deed vide document no. 9037 of 2016 registered at S.R.O., Chevella, Telanagana pertaining to the immovable property of Plot No. 32 in survey No's. 347/P, 354/P, 360/P, 361/P, 362/P & 365/P admeasuring 388 Sq. Yards or 324.40 Sq. Meters situated at A.M.R. Mega City at Surangal Village and Moinabad Grampanchayath. That my client already lodged a complaint to the police. That my client intends to alienate the said property to a third party basing on the certified copy of the same and If anybody have objections may contact the below mentioned address with relevant document. My client shall proceed further with the proposed transaction before the Sub- Registrar Office, Chevella, Telangana after 7 days from date of this publication.

**M/s. KOTA SAMEER KUMAR**
**Advocate**
1-9-34/4/A/2, Beside Sree JV High School, Ram Nagar, Hyderabad -20
98491 20443

**IN THE COURT OF HON'BLE V ADDL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT COURT. AT L.B. NAGAR**
**O.S. No. 30 of 2024**

Between:
1. Smt. V.S. Vally, W/o Late V.V Srinivsan, Aged about 54 years, Occ: Private Teacher, R/o H.No.37-123/1, Sai Karthik Palace, Plot No. 201, Neredmet X Road, Sri Colony, Malkajgiri Mandal, Medchal-malkajgiri Dist, Telangana. Pin. 500056. ....Plaintiffs
AND
1. The Tahsildar, Ghatkesar Mandal, Medchal-malkajgiri District.
2. All Concerned. ... Defendants

Whereas the above named plaintiffs are filed the above case to declare the plaintiffs are the successors and only legal heirs of deceased late Sri, Prakash Igram@J.Prakash, and the above matter is posted on 07-03-2024 for appearance of any persons for objections. The Hon'ble court was pleased to direct to take out notice through paper publication. Hence, take notice as the case is posted on 07-03-2024 at 10.30 am, Kindly appear in persons or through your counsel on the said case date.

**SCHEDULE OF PROPERTY:**
All that open plot bearing No. 14, and in survey no's. 116/A/B/2,139/B, admeasuring 150 sq. yards, or 125, sq metrs, of metro country, Situated at Ankushapur, village, grampanchyat Rev, ghatkesar mandal, Medchal-Malkajgiri Dist, old (R.R.dist), And bounded by: East: 30 wide road, West: plot No. 23, South: plot No. 15, North: Plot No.13.

**// BY ORDER OF THE COURT//**
**Sd/- DURGAPUR VIJENDER,**
**Advocate**
H.NO. 8-1-15/27,Padmanagar saroornagar, karmanghat, Hyderabad-500079, TS.
Phone No.9581065399



పూల బోకే అందించి అభినందనలు తెలపుతున్న దృశ్యం

## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో హమీదుల్లానగర్ విద్యార్థికి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంక్

**శంషాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** శంషాబాద్ మండలం హమీదుల్లానగర్ గ్రామానికి చెందిన విద్యార్థి కాసారం అచల్ యాదవ్ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో రెండోర్యాంక్ సాధించాడు. రాష్ట్రస్థాయిలో రెండు ర్యాంక్ సాధించిన అచల్‌యాదవ్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి తన ప్రతిభ నుచాటి 99.94 శాతం మార్కులు సాధించిన అందరిని ఆకట్టుకున్నాడు. ఆదిభట్లలోని ఎస్సార్ కాలేజీకి చెందిన విద్యార్థి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటడం పట్ల ఘూన్సీ మియాగూడ గ్రామ సర్పంచ్ దేవిక జగన్‌గౌడ్, దేపల్లే సుజాత మల్లేష్‌గౌడ్. తొండుపల్లి గ్రామపంచాయతీ మాజీ సభ్యుడు ఇంజమూరి అమరేందర్‌గౌడ్, బి.నరేందర్‌గౌడ తదితరులు అచల్‌యాదవ్‌ను అభినందించారు.

## బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత



బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

**కడ్తాల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఈనెల 20 నుండి 26వ తేదీ వరకు జరిగే శ్రీశ్రీశ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములుకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారికి అందజేయడం జరిగింది. కార్యక్రమంలో బ్రహ్మోత్సవాల ఉత్సవ చైర్మన్ పాలాది ఆంజనేయులు, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహారెడ్డి పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన అధికారులు

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 14,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలో ఇటీవల బదిలిపై వెల్లిన తహసీల్దారు, ఎంపిడిఓ స్థానంలో అధికారులు బుదవారం బాధ్యతలు చేపట్టారు. ఎంపిడిఓగా ప్రవీన్‌కుమార్, తహసీల్దారుగా జగదీశ్వర్‌లు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరికి అందించేందుకు కృషి చేస్తామన్నారు. మండలంలోని అన్ని పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు సహాకరించాలని వారు కోరారు.

## దౌల్తాబాద్ నూతన ఎంపిడీఓగా జి.విజయలక్ష్మి

**దౌల్తాబాద్,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** దౌల్తాబాద్ నూతన ఎంపిడీఓగా జి.విజయలక్ష్మి బుధవారం రోజు బాధ్యతలను స్వీకరించారు. గతంలో రంగారెడ్డి జిల్లా యాచారం ఎంపిడీఓగా విధులు నిర్వహించి, బదీల్లిల్లో బాగంగా ఇక్కడికి వచ్చారు.అ సంధ్భంగా ఆమెకు మండల ఎంపీపీ విజయ్‌కుమార్ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి కార్యాలయ సిబ్బంది స్వాగతం పలుకుతూ సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల పరిషత్ అభివృద్ధిలో ఎంపిడీఓ పాత్ర చాలా కీలకమైందని,పలు సమస్యలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెల్లాలని అన్నారు.అనంతరం పంచాయితీ కార్యదర్శిలు ఉపాధిహామి సిబ్బందితో సమవేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవీందర్,ఏఈ శివకుమార్ సిబ్బంది,చిన్న స్వామి,ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరణ



నూతన ఎంపిడివోను సన్మానిస్తున్న ఎంపివో షఫీ ఉల్లాఖాన్

**ధారూర్,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** ధారూర్ మండలం నూతన ఎంపిడివోగా నరసింహులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మహేశ్వరం మండలం నుంచి బదిలీపై వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడివోకు ఎంపిఓ షఫీ ఉల్లాఖాన్ గ్రామపంచాయతీల కార్యదర్శులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

## నేటితో ట్రాఫిక్ చలాన్ రాయితీ ముగింపు
### సీఐ రామకృష్ణ

**ధారూర్,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త** పెండింగ్ చలాన్ల రాయితీ గడువు నేటితో ముగిసిపోతుందని దానిని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని ధారూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. తమ వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లను క్లీయర్ చేసుకోవాలని చేసుకోకుండా ఎవరైనా ఇంకా చలాన్లును పెండింగ్ ఉంచు న్నట్లయితే వాహనదారులపై చట్టం ప్రకారం చర్యతీకోబడుతుందని హెచ్చరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### బషీరాబాద్ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకటేశం

**బషీరాబాద్,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త** బషీరాబాద్ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకట్ స్వామి సంగారెడ్డి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో బొంరాస్‌పేట్ మండలంలో విధులు నిర్వహిస్తున్న వెంకటేశం బషీరాబాద్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## రాంపూర్‌లో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణ పనులు ప్రారంభం



**తలకొండపల్లి ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త** తలకొండపల్లి మండలం రాంపూర్‌లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఇచ్చిన మాట మేరకు ఎమ్మెల్యే నిధుల నుంచి ముదిరాజ్ సంఘం భవననిర్మానికి రూ 5లక్షలు మంజూరు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం భవన నిర్మాణపను గ్రామ మాజీ సర్పంచ్ రెడ్డిమరియు మాజీ ఎంపిటిసి తిక్కల వెంకటయ్యలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వెంకట్‌రెడ్డి, ఎన్న రాజు శంకరయ్య జంగయ్య జంగిలి జగదీష్ తదితులు పాల్గొన్నారు.



ఆలయంలో వసంత పంచమి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తున్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు



సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న చిన్నారులు



మజీద్‌పూర్‌లో వసంత పంచమితో చిన్నారి రక్షిత శ్రీసరస్వతి మాతగ వేషదారణ వేసిన దృశ్యం

# ఘనంగా వసంత పంచమి వేడుకలు

**యాచారం ఫిబ్రవరి14,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో జ్ఞానసరస్వతి ఆలయ వ్యవస్థాపకులు సదా వెంకట్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులతో కలిసి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి అభిషేకం అలంకరణ సుమారు 350 మంది చిన్నారులకు పూజ్యశ్రీ విద్యారణ్య భారతి స్వామీజి కరకమలములచే అక్షరాభ్యాసం,10వ తరగతి విద్యార్థులచే శ్రీ సర స్వతి హోమం అమ్మవారి సుప్రభాతం పాటల ఆవిష్కరణ, విద్యార్థులు సంపూర్ణ వికాసం కాంక్షిస్తూ సంకల్ప భవన్‌పైన సంకల్ప ధ్వజా విష్కరణ నుండి ఒక సంవత్సరం పాటు సేవాసమతి ద్వారా అప్ప గించిన బాధ్యతను నిర్వర్తిస్తానని మండలీల సభ్యుల ప్రతిజ్ఞ చేపించారు. భక్తులకు అందరికీ అన్నప్రసాద వితరణ పదవ తరగతి విద్యా ర్థులచే పల్లకీ సేవ,ఉత్సవ ఊరేగింపు నిర్వహింహిచారు.పూజ్య విద్యారణ్య భారతీ స్వామిజీ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ...ఈ ప్రపంచలో మనకు ఎన్ని మంచి గుణాలున్న ఏకాగ్రత,జ్ఞాపకశక్తి ఉండాలన్నారు. ఇవి రెండు లేకపోతే ముందుకెళ్లలేమన్నారు. విద్యార్థు లకు జ్ఞాపక శక్తి పెరగడానికి మెలుకువలు తెలిపారు.దేశానికి ధర్మానికి మంచి పౌరులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ సదా వెంకట్, సమన్వయ మండలి సభ్యులు సంగేం గణేష్, రాఘవేంద్ర శర్మ,మూడేడ్ల వెంకట్ రెడ్డి,ఐలపురం జలందర్,శివ కుమార్, నిఖిల్ కుమార్,జలంధర్,సంతోష్ కుమార్, మాతృమండలి సభ్యులు రుద్రమ్మ,దీపిక అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

### షాబాద్‌లో..

**షాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** షాబాద్ మండలంలోని శ్రీచైతన్య పాఠశాల, శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారులకు సామూహిక అక్షరభ్యాసం చేయించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, రమేష్‌లు మాట్లాడుతూ.... చిన్ననాటి నుండే విద్యార్థుల ప్రతిమను వెలికితీసేందుకు విద్య ఎంతోగానో ఉపయోగపడుతుందన్నారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులకు కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుండే క్రమశిక్షణతో మెలిగి ఉన్నతస్థాయికి చేరుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

### తాండూరులో..

**తాండూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** వసంత పంచమి వేడుకలు తాండూరులో వైభవంగా నిర్వహించారు. పలు ప్రైవేటు పాఠశాలలో చిన్నారులకు సామూహికంగా అక్షరాభ్యాసం చేయించారు. వసంత పంచమి రోజు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం అనాదిగా వస్తుంది. వసంత పంచమిని పురష్కరించుకోని బుధవారం పట్టణంలోని శివాజీచౌక్‌లోని సాయిమేధా విద్యాలయం, షావుకార్‌పేట్‌లోని ఆపిల్‌కిడ్స్ ప్లే స్కూల్‌లో వేదపండితుల మంత్రోచ్ఛరణలతో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. పండితులు చిన్నారులను ఒడితో కూర్చోబెట్టుకుని పలకపై అక్షరాలను వ్రాసి చిన్నారులచే దిద్దించారు. చదువుల తల్లి సరస్వతీ జయంతి రోజు చిన్నారులకు అక్ష్యరాభ్యాసం చేయించడం వల్ల విద్యలో విజయం సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### శ్రీసరస్వతి మాత వేషధారణ

**శామీర్‌పేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

మజీద్‌పూర్‌లో చిన్నారి రక్షిత వసంత పంచమిని పురస్కరించుకుని శ్రీసరస్వతి మాతగ వేషదారణలో ఉండటం అందరిని ఆకట్టుకుంది. బుధవారం శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్‌లో చిన్నారి రక్షితను వసంత పంచమిని పురస్కరించుకుని శ్రీసరస్వతి మాతగ వేషదారణ, వివిధ రకాలుగ వేషదారణలో శ్రీసరస్వతి మాతగ తయారు కావటం అందరిని ఆ చిన్నారి రక్షిత ఆకట్టుకుంది.

## యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

**కొత్తూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మె సత్యనారాయణ అన్నారు. కొత్తూర్ పురపాలిక పరిధిలోని పెంజర్ల రోడ్డులో బుధవారం నూతనంగా ఎస్.ఎన్ మొబైల్ షాపును బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మె సత్యనారాయణ ప్రారంభించారు. మొబైల్ షాప్ యజమాని నాయకులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... యువత స్వయం ఉపాధి ఉపయోగించుకోవాలన్నారు. నేటి సమాజంలో ప్రభుత్వ ఉద్యోగాలు దొరకడం అతి సహజం యువత స్వయం కృషితో ముందుకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ కమ్మరి జయమ్మ జనార్దన్ చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇందూరి శ్రీనివాస్, రాజు, బ్యాగరి రాజు, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు కడాల శ్రీశైలం, రాజశేఖర్, నరసింహ, కృష్ణ, మల్లేష్, ఆంజనేయులు, పాండు, నరేష్, నరసింహగౌడ్, రామకృష్ణ, తండా రవి, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌గా నాగిరెడ్డి

**మేడ్చల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌గా నాగిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన త్రిల్లేశ్వర్ రావు ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్‌కు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో భువనగిరి నుంచి మేడ్చల్‌కు నాగిరెడ్డి బదిలీపై వచ్చారు. ఆయన మున్సిపల్ కార్యాలయంలో బుధవారం విధుల్లో చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిని కౌన్సిలర్ గౌడె మహేష్‌తో పాటు పలువురు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

## దేశసేవ కోసం ఉద్యోగంలో చేరండి : రాష్ట్ర అధ్యక్షులు

**దోమ.ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** దేశరక్షణ కోసం మిలటరీ ఉద్యోగంలో చేరేందుకు యువతీ యువకులు ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ పారామిటలరీ సంఘం అద్యక్షులు సైదయ్య అన్నారు.2019 ఫిబ్రవరి 14 నజమ్ముకాశ్మీర్ రాష్ట్రం పుల్వామా జిల్లాలో ఉగ్రవాదుల దాడిలో అమరులైన 14 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లపోటోలకు బుదవారం నాడు దోమ మండల కేంద్రములో నివాళులు అర్పించి శ్రద్దాంజలీ ఘటించారు.ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూ దేశరక్షణ కోసం ప్రాణాలనులెక్క చేయకుండా కుటుంబాలకు దూరంగా ఉంటు బిఎస్ఎఫ్,మిలటరీ,పిఆర్‌పిఎఫ్ ఉద్యోగం చేస్తున్నవారికి దేశ ప్రజలందరు గౌరవించి ఆదరించాలని సూచించారు.మిలటరీ సిబ్బంది లేకుంటే దేశం చిన్నాబిన్నం అయ్యే పరిస్తితి ఉందని అన్నారు.అందకు అదికారంలో ఉన్న ప్రభుత్వాలు మిలటరీ సిబ్బందికి తగు న్యాయం చేయాలని కోరారు.వికారాబాద్ జిల్లా రిటైర్డ్ మిలటరీ సంఘం ప్రదానకార్యదర్శి రాకొండ గురునాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చి ప్రోత్స హిస్తున్నకొన్ని దేశాలను ఐక్యరాజ్యసమితిలో దూరంగా ఉంచాలని అన్నారు.ఉగ్రవాదులను అణిచి వేసెందుకుకఠిన చర్యలు చేపట్టాలని కోరారు.పాఠశాల విద్యార్థులతో ఉగ్రదాలను శిక్షించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమములో దోమ మండల కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు విజయకుమార్‌రెడ్డి,మిలటరీ రాష్ట్ర సంఘం ప్రదానకార్యదర్శి దేవేందర్, నారాయణరెడ్డి, జిల్లా అద్యక్షులు లింగమయ్య,గోపాల్,జాహంగీర్,ఖాజా, ప్రభుదాస్, విద్యార్థులు పాల్గోన్నారు.

## కారు ఢీకొని ఇద్దరి యువకులకు తీవ్రగాయాలు
### -క్షతగాత్రుని ప్రాణం కాపాడిన 108 సిబ్బంది

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** కారు ఢీకొని బైక్‌పై వెళ్తున్న ఇద్దరికి తీవ్రగాయాలు కాగా ఒకరు ప్రాణాపాయస్థితిలో ఉండగా 108 సిబ్బంది అతని ప్రాణం కాపాడారు. కీసర మండలం రాంపల్లికి చెందిన దప్పు ప్రశాంత్ (32), దప్పు శ్రీకాంత్ (26) లు బైక్‌పై ఘట్‌కేసర్‌కు పని మీద వచ్చి తిరిగి వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యారు. ఘట్‌కేసర్ మున్సిపల్ యంనంపేట్ చౌరస్తా సమీపంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం రోడ్డు వద్ద మంగళవారం రాత్రి 11 గంటలకు వారి బైక్‌ను ఇన్నోవా కారు (ఏపీ29ఎఎఫ్3456) ఢీకొట్టింది. దీంతో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా ప్రశాంత్ కడుపు భాగం చీలి ప్రేగులు బయటకు వచ్చి తీవ్ర రక్తస్రావం కల్గింది. వాహనదారులు గమనించి 108కి సమాచారం ఇవ్వగా వారు ఘటనా స్థలానికి చేరుకున్న కీసర 108 సిబ్బంది ఈఎంటి చిత్రం రవి, ఫైలట్ రాంచందర్‌లు క్షతగాత్రులను అంబులెన్సులోకి తీసుకొని ఆక్సీజన్ సరఫరా చేస్తూ అత్యవసర వైద్యం అందించారు. ఘట్‌కేసర్ కమ్యూనిటీ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించగా గాంధీ ఆసుపత్రికి తరలించాలని వైద్యులు సూచిండంతో వారు క్షతగాత్రుడు ప్రశాంత్‌కు రక్తస్రావం కాకుండా అదు చేసి బయటకు వచ్చిన ప్రేగులను సున్నితంగా మెత్తటి స్టెరైల్ క్లాత్‌తో కప్పి పొడి పారకుండా చేసి నార్మల్ సెలైన్ వాటర్‌ను క్లాత్ మీద వేసి గ్లూకోస్ ద్రవాలను సెలైన్ ద్వారా ఎక్కిస్తూ ఎప్పటికప్పుడు నాడీ వ్యవస్థను చెక్ చేసుకుంటూ అత్యవసర వైద్యుల సూచనలు పాటించి ప్రశాంత్ ప్రాణం కాపాడుతూ గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రి వైద్యులు పరిక్షించి తీవ్ర గాయాలతో ప్రేగులు బయటకు వచ్చిన క్షతగాత్రున్ని జాగ్రత్తగా వైద్యం అందిస్తూ గాంధీకి తరలించడం పట్ల 108 సిబ్బందిని అభినందించారు. ప్రశాంత్, శ్రీకాంత్‌లు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపి ప్రమాదానికి కారణమయ్యాడని పోలీసులు తెలిపారు. ఈమేరకు ప్రశాంత్ భార్య జయశ్రీ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

## ఘనంగా వసంత పంచమి పర్వదినం

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** వసంతి పంచమి పర్వదినాన్ని పురష్కరించుకుని మండలంలోని రాఘవాపూర్ గ్రామ శివారులోని పంచ వటి క్షేత్రం చిన్నారుల కేరింతలు, భక్తుల అమ్మవారి నామస్మరణతో అలరా రింది. మంజీరానది తీరాన కొలువున్న అక్షర స్వరూపిణి సరస్వతి మాతకు దర్శించుకునేందుకు సంగారెడ్డి జిల్లాతో పాటు పరిసరంగా ఉన్న కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. సకల మత స్థాపిత సద్గురువు కాశీనాథ్ బాబ ఆధ్వర్యంలో ఉత్సవాలు వైభవంగా కొనసాగాయి. ఆయా ప్రాంతాల నుంచి పల్లకి సేవ, భోనాల ఊరేగింపుతో ఆలయానికి చేరుకుని అమ్మ వారిని దర్శించుకున్నారు. మాజీ ఎంపి ఎం.బాగారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ తరఫున డిసిసిబి మాజీ చైర్మన్, బిజెపి నాయకులు ఎం.జైపాల్‌రెడ్డి నేతృ త్వంలో పూజా సామాగ్రి, చిన్నారులకు పలకలు, బలపాలు అందించగా ఆలయంలో 1000 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.



వార్షికోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన కల్యాణోత్సవానికి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు తీసుకువెళ్లుతున్న కౌన్సిలర్ హరిప్రసాద్‌రావు.

## సంస్కృతి టౌన్‌షిప్‌లో ఘనంగా శ్రీగిరి వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 14, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ సంస్కృతి టౌన్‌షిప్‌లోని శ్రీగిరి వేంకటేశ్వర స్వామి ఆలయ 7 వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఆలయ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని నిర్వహకులు స్వామివారికి కల్యాణం జరిపించారు. స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలకు స్వామివారికి పట్టు వస్త్రాలను స్థానిక మున్సిపల్ కౌన్సిలర్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు బెజ్జంకి హరిప్రసాద్‌రావు దంపతులు సమర్పించారు. స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలకు బీజేపీ రాష్ట్ర నాయకుడు స్థానిక ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి హాజరై స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. ఎంపీపీకి ఆలయ నిర్వహకులు శాలువా కప్పి సత్కరించారు. స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలకు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. నిర్వహకులు భక్తులు అన్నదానం చేశారు.

## బషీరాబాద్ ఎంపిడివో రాఘవులు



**బషీరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాత వార్త:** బషీరాబాద్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో చాలా కాలంగా ఖాళీగా ఉన్నాయి. ఎంపిడివో స్థానాన్ని అధికారులు నియమించారు. ఈ మేరకు బషీరాబాద్ ఎంపిడివోగా రాఘవులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది ఎంపిడివోను పూలమాలు శాలువాలతో సన్మానించారు

## రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అధికారుల బదిలీల ప్రక్రియ జోరు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగ ముందస్తుగ జిల్లాలో మూడు సంవత్సరాలకు పైగా ఒకే చోట పనిచేసిన వివిధ శాఖల అధికారులను, అదే జిల్లాలో పనిచేసే వారిని గుర్తించి ప్రభుత్వం బదిలీలు చేస్తుంది. ఈ ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగ జరుగుతున్నప్పటికీ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోనూ బదిలీల పర్వం జోరుగా కొనసాగుతుంది. వివిధ శాఖలకు చెందిన అధికారులకు స్థాన చలనం కల్గుతుంది. జిల్లా స్థాయిలో, మండల, మున్సిపల్ స్థాయిల్లో ఎంపిడిఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ ఇన్స్‌పెక్టర్లు, జిల్లా స్థాయి అధికారుల బదిలీల పర్వం కొనసాగుతుంది. దీనిని బట్టి త్వరలోనే పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడవచ్చని స్పష్టం అవుతుంది. జిల్లాలో మాత్రం సీనియర్ అధికారులు అందరు కూడ బదిలీలు అవుతున్నారు. వారి స్థానంలో కొత్త వారు విచ్చేసి బాధ్యతలు తీసుకుంటున్నారు. కొన్ని శాఖలకు సంబంధించిన జిల్లా, మండల స్థాయిల అధికారులు పైరవీలు కూడ చేసుకుంటూ అనుకూల స్థలాలకు బదిలీలు చేసుకునేలా కూడ వ్యవరిస్తున్నట్లు పరిస్థితిని బట్టి స్పష్టం అవుతుంది. రాజకీయ పలుకుబడితో, యూనియన్ల సంఘాల నేతలతో, అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల అండదండలతో అనుకూల ప్రాంతాలకు బదిలీలు జరిగేలా పలువురు విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు కూడ ప్రచారం జరుగుతుంది. ఎన్నికల కమిషన్ సూచనల మేరకు బదిలీలు తప్పనిసరి కావటంతో బదిలీలు తప్పవని అనుకూలంగ వచ్చినా, దూరంగ వచ్చినా బదిలీపై సంబంధిత శాఖల అధికారులు వెళుతున్నట్లు స్పష్టం అవుతుంది. బదిలీల ఉత్తర్వులు వెలువడిన వెంటనే రిలీవ్ అయి బదిలీ ఉత్తర్వులతో ఆయా ప్రాంతాల్లో బదిలీ పోస్టింగ్ చోటకు వెళ్లి బాధ్యతలు అధికారులు స్వీకరించటం జరుగుతుంది. అయితే శాఖల వారీగ బదిలీలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎన్నికల కోడ్ రాకముందే బదిలీల ప్రక్రియ పూర్తి కానున్నట్లు స్పష్టం అవుతుంది.

## సిర్గాపూర్ ఎంపిడిఓగా మల్సూర్

**సిర్గాపూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా మల్సూర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో బుధవారం మల్సూర్ మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన మల్సూర్‌ను మండల పరిషత్ సిబ్బంది, ఎంపిపి అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.

## జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ బదిలీ

**సంగారెడ్డి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** జహీరాబాద్ మున్సిపల్ కమి షనర్ డి.సుభాష్‌రావు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నూతన మున్సిపల్ కమిషనర్‌గా సదాశివపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి జహీరాబాద్ మున్సిపాలిటీకి బదిలీ చేశారు.

### జహీరాబాద్ ఎంపిడివోగా మహేందర్‌రెడ్డి...

జహీరాబాద్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా మహేందర్‌రెడ్డని నియమించారు. ఇంత వరకు ఎంపిడిఓగా సేవలు అందించిన పి సుమతిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. మహేందర్‌రెడ్డి నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం ఎంపిడిగా పనిచేసి జహీరాబాద్‌కు బదిలీ వచ్చారు.

## ఘట్‌కేసర్ ఎంపిడిఓగా గీతారెడ్డి బాధ్యతల స్వీకరణ

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎల్.గీతారెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆమె బాధ్యతలు స్వీకరించి ఎంపిఓ బి.నందకిషోర్, సిబ్బందితో సమావేశమయా ్యరు. యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలం నుంచి ఆమె ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఘట్‌కేసర్ ఎంపిడిఓగా ఆరు సంవత్సరాల పాటు పనిచేసిన యేళ్ల అరుణరెడ్డి సంగారెడ్డి జిల్లా జిన్నారంకు బదిలీ అయ్యారు. మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమీషనర్ అనిత రామచం ద్రన్ ఎంపిడిఓల బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. ఘట్‌కేసర్ మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బందితో సమన్వయంతో పని చేసి మండలాభివృద్ధికి కృషి చేస్తామని ఈసందర్భంగా ఎంపిడిఓ గీత తెలిపారు.

## ఘట్‌కేసర్ పట్టణంలో దొంగతనాలను అరికట్టాలి
### -తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలు
### -మేడపాటినగర్‌లో వెండి అపహరణ

**ఘట్‌కేసర్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణంలో దొంగతనాలను అరికట్టడంతో పోలీసులు విఫలమవుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. మేడపాటినగర్‌లో వరుస చోరీలు జరుగుతుండగా తాజాగా కాలనీలో తాళం వేసిన ఇంట్లో దొంగలు పడి వెండి ఎత్తుకెళ్లారు. ఘట్‌కేసర్ మున్సిపల్ మేడపాటినగర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బండి శివశంకర్ ఇంటికి తాళం వేసి సంస్కృతి టౌన్‌షిప్‌లో ఉంటున్న తన తల్లి వద్దకు వెళ్లి మరుసటి రోజు ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగులగొట్టి ఉంది. బీరువాలో ఉన్న సుమారు కిలోవెండి వస్తువులు కనిపించలేదు. దీంతో ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. కాలనీలో సిసి కెమెరాలు లేకపోవడంతో దొంగతనాలకు ఆస్కారం ఏర్పడుతుందని, పోలీసులు పట్రోలింగ్ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. ఇటీవల మేడపాటినగర్‌కాలనీల్లో వరుసగా చోరీలు జరుగుతండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ పాలకవర్గం లక్షల రుపాయలు మంజూరు చేసినట్లు చెబుతున్నా కెమెరాల ఏర్పాటు పనులు చేయడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. రాత్రి పూట కొందరు గురుకుల్, ప్రైమ్‌లాండ్ వెంచర్ పరిసరాల్లో మద్యం, గంజాయి తాగుతూ తిరుగుతున్నారని పోలీసులు నిఘా ఏర్పాటు చేసి చోరీలను అరికట్టేందుకు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

## ఘట్‌కేసర్ తహశీల్దార్‌గా రజని బాధ్యతల స్వీకరణ

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండల తహశీల్దార్‌గా డిఎస్.రజని బాధ్యతలు చేపట్టారు. తహసీల్ కార్యాలయంలో ఆమె బాధ్యతలు స్వీకరించి సిబ్బందితో సమావేశం అయ్యారు. నాయబ్ తహశీల్దార్ సందీప్‌రెడ్డి, గిర్దావర్ పద్మనాభచారీ, సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కొంగరకలాన్‌లోని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని అర్బన్ లాండ్ సీలింగ్ విభాగం నుంచి రజని ఘట్‌కేసర్ తహశీల్దార్‌గా బదిలీపై వచ్చారు. ఐదునెలల పాటు ఘట్‌కేసర్ తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన కృష్ణ మల్కాజ్‌గిరికి బదిలీపై వెళ్లడంతో గత నెలరోజులుగా కీసర తహశీల్దార్ అశోక్‌కుమార్ ఇక్కడి అదనపు బాధ్యతలు నిర్వహించారు. నూతన తహశీల్దార్‌గా ధర్మపురి శ్రీనివాస్ రజనీ బాధ్యతలు చేపట్టి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## 15నుంచి శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

**తలకొండపల్లి,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో గల శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 15 నుంచి నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు ముకురాల వెంకటేశ్వర శర్మ తెలిపారు.

## పామెన భీంభరత్‌ను కలిసిన నాయకులు



పామెన భీంభరత్‌ను కలిసిన నాయకులు

**షాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీం భరత్‌ను తన నివాసంలో షాబాద్ మండల ముద్దెం గూడ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, మల్లారెడ్డిగూడ మందుగుల మా ణిక్యం, సీతారాంపురం డి.శ్రీనివాస్, డి.యాదయ్య, వి.రాజేందర్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## సరస్వతి మాత చిత్రాన్ని వేసిన మూగ విద్యార్థి

**సిర్గాపూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండలంలోని తడ్కల్ గ్రామానికి చెందిన మూగ కళాకారుడు గూడూరు ఆగమప్ప పాఠశాలలో వసంతి పంచమి పర్వదినాన్ని పురష్కరించుకుని తన కుంచెతో అక్షర స్వరూపిణి సరస్వతి మాత చిత్రాన్ని చిత్రీకరించారు. గ్రామస్థులు పాఠశాలకు చేరుకుని విద్యార్థి చిత్రీకరించిన సరస్వతి మాత చిత్రాన్ని తలకించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థిని అభినందించారు.

## విజ్ఞాన జ్యోతిలో వసంత పంచమి వేడుకలు

**ఝరాసంగం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని విజ్ఞాన జ్యోతి మోడల్ స్కూల్‌లో బుధవారం వసంత పంచమి పర్వదినంను భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపకున్నారు.పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అక్షర స్వరూపిణి సరస్వతి మాత చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు.